తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI
శుక్రవారం, 11 అక్టోబర్ 2024



## మాజీ సీఎం కేసీఆర్ ను కలసిన నోముల భగత్



హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి) : నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ జన్మదినం సందర్భంగా మాజీ సీఎం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ను గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కెసిఆర్ భగత్ ను జన్మదినం సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఉదయం హాలియాలోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు రక్తదాన శిబిరం నిర్వహించారు. మిగతా 2లో..






# ఘనంగా పూల పండుగా..

### ఊరు వాడ అంగరంగ వైభవంగా తీరొక పువ్వులతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఆటపాటలతో ఆడి పాడిన మహిళలు, యువతులు చిన్నారులు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూవాడా.. ఉయ్యాల పాటలతో మార–ుమోగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. గాజుల చేతుల చప్పట్లతో.. వీధులన్ని మారుమోగాయి. హరివిల్లు నేలపై పరుచుకుందా అన్నట్లుగా మహిళలు, యు–వతుల కేరింతలతో ఊర్లన్నీ సందడిగా మారాయి. గౌరమ్మను మిగతా 2లో..

## నేడే యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాలకు

# శంకుస్థాపన..

- మునుగోడు మండలం కల్వకుంట్ల గ్రామంలో 25 ఎకరాల్లో 100 కోట్లతో పాఠశాల నిర్మాణం
- రాష్ట్రవ్యాప్తంగా 28, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాలుగు నియోజకవర్గాలలోశంకు స్థాపన



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాల) మునుగోడు మునుగోడు నియోజకవర్గానికి మంజూరు అయింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 11న 28 నియోజకవర్గాలలో 100 కోట్ల రూపాయల చొప్పున నిర్మించే ఈ పాఠశాలలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునుగోడు, మిగతా 2లో..

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన

నల్గొండ లో మంత్రి వెంకట్ రెడ్డి, మునుగోడు లో రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన

శంకుస్థాపనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి


ప్రజాజ్యోతి ప్రతినిధి /నల్గొండ రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ప్రామాణిక విద్యను అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు జిల్లాలోని నల్గొండ,మునుగోడు నియోజక వర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్

మిగతా 2లో..

## వైద్యాధికారులు, అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిచాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కె. జండగే.

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి) చౌటుప్పల్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.వైద్య సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.ఇన్ పేషెంట్ రూములను కలియ తిరిగారు, పేషెంట్ల వివరాలను పరిశీలించారు. హాస్పిటల్ నిర్వహణ తీరును పరిశీంచి,సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. ఇన్, అవుట్ పేషంట్ల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం వార్డులను సందర్శించి అక్కడ వైద్యం అందుతున్న మిగతా 2లో..



## మాజీ సీఎం కేసీఆర్ ను కలసిన నోముల భగత్

మొదటిపేజీ తరువాయి..

జన్మదినం పురస్కరించుకొని మొక్కను నాటారు.కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఆధార అభిమానాలతో విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నా య ం క ు ల క ు , ప్ర జా ప్ర తి ని ధ ు ల క ు కార్యకర్తలకు,అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు,పిడిగం నాగయ్య,రవి నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు,మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పిల్లి అబినయ్,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పూల పండుగా..

మొదటిపేజీ తరువాయి..

కొలుస్తూ జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేళ మండలంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు., గుండాల మండలం లోని 19 గ్రామపంచాయతీలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు ఇందులో భాగంగా ఆయా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గ్రామ కార్యదర్శి సిబ్బంది బతుకమ్మ ఆడే



ప్రదేశంలో ఏర్పాట్లు చేసి బతుకమ్మ ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు గ్రామ సమీపంలో బతుకమ్మ ఆడి పాడి సమీపంలో ఉన్న చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు ఇందులో ప్రముఖులు ఆయా గ్రామాలలో బతుకమ్మ ఆడే ప్రదేశం, సందర్శించి వారి వారి స్థాయిని బట్టి బతుకమ్మకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు ఇందులో భాగంగా అనం తా రం సుద్దాల వెల్మ జాల మరిపడిగా తురకల షాపురం పెద్ద ప డి శాల వస్తా కుందూర్ బండ కొత్తపల్లి గ్రామాలలో బతుకమ్మలు ఇంటి నుండి బయలుదేరే ముందు భారీ వర్షం పడి గంట ఆలస్యంగా ప్రారంభమైన రాత్రి పొద్దుపోయేంత వరకు మహిళలు బతుకమ్మను ఆడి పాడారు. బతుకమ్మ ఆడే ప్రదేశంలో గ్రామాభివృద్ధి కమిటీ యూత్ క్లబ్బులు యువజన సంఘాలు ఉత్సాహవంతులు బతుకమ్మకు ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు.




## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి..

రెసిడెన్షియల్ స్కూల్స్ ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం ఆయన యంగ్ ఇండియా - ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాల శంకుస్థాపన ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్లు,సంబంధిత అధికారులతో టేలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎస్ సి,ఎస్ టి, బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు, అన్ని సౌకర్యాలతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశ్యం తో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాలలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగా నేడు ఉదయం 10 గంటలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ సమీపంలోని గంధం వారి గూడెంలో మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు మండలం,కల్వకుంట్ల గ్రామం వద్ద శంకుస్థాపనలు చేయనున్నట్టు తెలిపారు.ఈ పాఠశాలల శంకుస్థాపన కార్యక్రమాలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని సూచించారు.ఎస్ సి,ఎస్ టి,బి సి ,మైనారిటీ రెసిడెన్సియల్ పాఠశాలలకు చెందిన తల్లిదండ్రులు,టీచర్లు,అంగన్ వాడి టీచర్లు,మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.శంకుస్థాపనలు నిర్వహించే చోట డయాస్,స్టేజి,పబ్లిక్ అడ్రెస్ సిస్టం,తాగునీరు,ఎల్ ఈ డి స్క్రీన్ ల వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని, ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.ఈ స్కూళ్ల నిర్మాణాలను రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర,ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు మాట్లాడారు.

## నేడే యువ భారత్ సమీకృత గురుకుల పాఠశాలకు

# శంకుస్థాపన..

మొదటిపేజీ తరువాయి..

హుజూర్ నగర్, నల్లగొండ, తుంగతుర్తి నియోజకవర్గాలలో రేపు పాఠశాలల కోసం శంకుస్థాపనలు జరగనున్నాయి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సర్వ హంగులతో, అధునాతన సౌకర్యాలతో ఒక్కో పాఠశాలను 25 ఎకరాలలో 100 కోట్ల



రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో మొదటగా 28 నియోజకవర్గాలను పైలెట్ ప్రాజెక్టు కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. మునుగోడు నియోజకవర్గం శుక్రవారం రోజు కల్వకుంట్ల గ్రామంలోని 25 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఈ పాఠశాలను నిర్మించడానికి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టినట్లు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు.

### మునుగోడు అభివృద్ధి లక్ష్యంగా... కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రణాళికలు

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిద్ధమైనట్లుగా తెలుస్తుంది. నియోజకవర్గంలో విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్తు, సాగు, తాగునీటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు అందించడానికి పట్టుదలతో ఉన్నట్లుగా తెలుస్తుంది. ఆ దిశగానే ఆయా శాఖల అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులు చేపడుతున్నారు. మునుగోడు నియోజకవర్గంలోని 50 పాఠశాలలను ప్రత్యేకంగా అన్ని హంగులతో తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్లు తెలుస్తుంది. ప్రతి మండల కేంద్రంలోని పాఠశాలకు 5 కోట్ల రూపాయలతో, గ్రామాల్లోని కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలకు రెండున్నర కోట్ల చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించి అన్ని సౌకర్యాలతో పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లుగా తెలుస్తుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను, గ్రామాలలోని సబ్ సెంటర్ లను సక్రమంగా నడిపిస్తూ, వైద్యులలో సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందాలని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు, మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు రోడ్డు సౌకర్యాలని కల్పించాలని, నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యలు లేకుండా చేయాలని, సాగు తాగునీటి సమస్యలను పరిష్కరించాలని పట్టుదలతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లుగా తెలుస్తుంది. అందుకు అధికారులతో వరుస సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు.

## వైద్యాధికారులు, అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిచాలి

మొదటిపేజీ తరువాయి..

పేషెంట్స్ తో మాట్లాడారు. హాస్పటల్ కు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ పేషెంట్లకు వైద్య సదుపాయాలు సకాలంలో సేవలందించాలన్నారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ఆసుపత్రి లో మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి మందుల కొరత లేకుండా చూడాలి లేకుంటే వెంటనే మందులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. హాస్పిటల్ లో జరుగుతున్న 100 పడకల నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. డయాలసిస్ యూనిట్ కలెక్టర్ సందర్శించారు. అక్కడ వున్నా వాటర్ ప్లాంట్ ను బయట పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజగోపాల్, అలివేలు, దేవేందర్, డిసి హెచ్ఎస్ చిన్నా నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దుర్గామాత దేవి అలంకరణలో అమ్మవారు

నాంపల్లి,అక్టోబర్,10(ప్రజాజ్యోతి): మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల్లో



భాగంగా ఎనిమిదో రోజు దుర్గామాత,కనకదుర్గాదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక మాజీ సర్పంచ్ బలుగూరి విష్ణువర్ధన్ సాగర్ పారిజాత దంపతులు అమ్మవారికి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అదేవిధంగా దసరా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలోని బలుగూరి అంజయ్య జయమ్మ, రామకృష్ణ శ్రీలత, మాజీ సర్పంచ్ జింకల వెంకటయ్య, శివ స్వామి, శ్రీకాంత్ స్వామి, జింకల వెంకటయ్య, బలుగూరి కరుణాకర్, బలుగూరి వెంకటయ్య, గ్రామ ప్రజలు దుర్గామాత పూజలో తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను పోలీస్ విచారణకు అనుమతించిన కోర్టు

హుజూర్ నగర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)

గతంలో హుజూర్ నగర్ తహశీల్దార్ గా పనిచేసిన వజ్రాల జయశ్రీ తన పదవీకాలంలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఇతరులకు బదిలీ చేసి అట్టి భూములపై వచ్చిన రైతుబంధు నిధులను స్వాహా చేశారనే ఆరోపణలతో బుధవారం హుజూర్ నగర్ పోలీసులు ఆమెను అరెస్టు చేసి స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి మారుతి ప్రసాద్ ఆమెకు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించడం, దరిమిలా ఆమెను పోలీసులు స్థానిక సబ్ జైలుకు తరలించడం విధితమే. కాగా గురువారం హుజూర్ నగర్ సిఐ చరమందరాజు తమ దర్యాప్తులో భాగంగా ఆమె నుండి మరింత సమాచారాన్ని రాబట్టడం కొరకు ఆమెను విచారించవలసి ఉన్నదని తెలుపుతూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ద్వారా తహశీల్దార్ జయశ్రీ ని ఐదు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించమని కోరుతూ కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. మరో పక్క జయశ్రీ తరపు న్యాయవాది ఆమెకు బెయిల్ మంజూరు చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. పోలీస్ కస్టడీ పిటిషన్ ను గురువారం న్యాయమూర్తి మారుతి ప్రసాద్ విచారించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి మారుతీ ప్రసాద్ తహశీల్దార్ జయశ్రీ ని శుక్రవారం ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల లోపు విచారించుటకు పోలీసులకు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా శుక్ర, శని, ఆది వారాలు న్యాయస్థానాలకు సెలవు దినాలు కావడంతో ఆమె దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ ను న్యాయమూర్తి సోమవారానికి వాయిదా వేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**ఆటపాటలతో ఆడి పాడిన మహిళలు, యువతులు చిన్నారులు**

తుంగతుర్తి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఊరూవాడా.. ఉయ్యాల పాటలతో మారుమోగాయి.



తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. గాజుల చేతుల చప్పట్లతో.. వీధులన్ని మారుమోగాయి. హరివిల్లు నేలపై పరుచుకుందా అన్నట్లుగా మహిళలు, యువతుల కేరింతలతో ఊర్లన్నీ సందడిగా మారాయి. గౌరమ్మను కొలుస్తూ జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేళ మండలంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా చౌరస్తాలన్నీ బతుకమ్మలతో, ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మండల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## కోలాట బృందానికి చీరల పంపిణీ ..

జి ఎన్ సి విక్టరీ చైర్మన్ గుండు వెంకట్ గౌడ్.

నడిగూడెం, అక్టోబర్ 10, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో మహిళలు కోలాటం నేర్చుకున్నారని తెలిసి ఆ గ్రామంలోని గుండు నారాయణ సుక్కమల



జ్ఞాపకార్థం వారి కుమారుడు జి ఎన్ సి(గుండు నారాయణ, చుక్కమ్మ)విక్టరీ ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్ గౌడ్ గారు కోలాట బృందానికి చీరలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండు సరిత గీతిక, ప్రిసిల్ల,గుండు సీతారాములు పోలంపల్లి వెంకటేశ్వర్లు పోలంపల్లి నరసింహారావు జడ గోపి, సైదమ్మ, లక్మి , సులోచన,పసుపులేటి రమాదేవి,భాగ్య లక్ష్మి, కృష్ణవేణి సరిత, నాగలక్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ నియామకాల్లో సత్తా చాటిన గ్రామ వాసులు

మోత్కూర్ అక్టోబర్ 10, (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన మాతంగి అశోక్, బిరెడ్డి గాయత్రి, తండ్రి బిరెడ్డి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ నియామకాల్లో సత్తా చాటారు, ఎంఈఓ, గోపాల్ రెడ్డి, చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడంతో గ్రామ వ్యాప్తంగా అభినందించారు.





## జిల్లా న్యాయ సేవ అధికార సంస్థఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

భువనగిరి,అక్టోబర్ 10(ప్రజాజ్యోతి)
జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవ,అధికార సంస్థ అధ్యక్షులు ఎ.జయరాజు



మాట్లాడుతూ తాము నిర్వహించే పనులను ఇష్టముతో,బాధ్యతతో,పూర్తి అవగాహనతో నిర్వహిస్తే మానసిక ఒత్తిడి ఉండదని, చేసే పనిలో నిబద్ధతకొరవడినా లేదా అధికంగా ఉహించుకొని భయానికి గురైతే మానసిక అనారోగ్యముతో జీవితములో చాలా కోల్పోవాల్సి వస్తుందని, ఆశలు సాధించుకొనే పరిమితులకు లోబడి ఉంటె వాటిని మానసిక ఒత్తిడి లేకుండా సాధించుకోవచ్చని, నేటి పరిస్థితులలో విద్యార్థి నుండి పెద్దవారి దాకా మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు తీసుకునే దాకా వస్తుందని ఈ ప్రమాధాన్ని అరికట్టాలంటే ప్రతీ ఒక్కరు మానసిక ప్రశాంత సాధన చేయాలని తెలిపారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఇంచార్జి కార్యదర్శి వి. మాధవిలత మాట్లాడుతు మానసిక ఒత్తిడి అనేది మనిషి ఆరోగ్యాన్ని క్రుంగ తీస్తుందని తెలిపి, సమాజములో మానసిక ఆరోగ్యం కోల్పోయిన వారికి ప్రతీ ఒక్కరు చేయుత ఇవ్వాలని వీరికి న్యాయ సేవ అధికార చట్టం ప్రకారం ఉచిత న్యాయ సహాయంపొందటానికి అర్హత ఉందని,మానసిక ఆరోగ్య చికిత్స వైద్యశాలల ద్వారా వారికి వైద్యం అందేలా మరియు మానసిక ఆరోగ్య చట్టం పరిధులను అనుసరించి వారికి చట్ట హక్కుల సాధికారతకు




ప్రభుత్వ మరియు సంఘ సేవా సంస్థలు చేయుత ఇవ్వాలని తెలిపారు. జిల్లా మానసిక ఆరోగ్య వైద్య అధికారి డా.ప్రీతి స్వరూప్ మానసిక ఆందోళనకు, ఒత్తిడికి మూలాలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వైద్య చికిత్స విధానాలు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ తో కార్యక్రమంలో పాల్గొన్నవారికి వివరించారు. డిప్యూటి డి.యం.హెచ్.ఓ శిల్పిని మాట్లాడుతు ఉచిత వైద్య సహాయం మరియు కౌన్సిలింగ్ కు టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత,భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ జైపాల్,శంకర్,న్యాయ వాదులు,భువనగిరి కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజాపేట లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

రాజాపేట, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
రాజపేట మండలంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అన్ని గ్రామాలలో




ఘనంగా జరిగాయి. గురువారం ఉదయం నుండి వేడుకలు ప్రారంభమయ్యాయి. వివిధ రకాల పూలను సేకరించి పోటీపడుతూ బతుకమ్మలను అందంగా పెద్దగా ఏర్పాటు చేశారు. బతుకమ్మలను ప్రధాన కూడళ్లలో దేవాలయాల వద్ద ప్రత్యేక స్థలాలలో ఏర్పాటుచేసి సద్దుల బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. పండుగ సందర్భంగా బంధువులు ఆప్తులు వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న స్థానికులు గ్రామాలకు వచ్చి పండగలో పాల్గొన్నారు. కొత్త బట్టలు ధరించి బతుకమ్మ పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ ఉత్సాహంగా పండుగ జరుపుకున్నారు. అనంతరం సమీప కాలువలు చెరువులలో




బతుకమ్మలను నిమజ్జనం చేసి ప్రసాద వితరణ చేశారు. పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ వారు తగు ఏర్పాటు చేశారు.

## పది లక్షలతో ముక్తపుర్ లో విద్యుత్ వెలుగులు

ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు

– కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10(ప్రజాజ్యోతి)



పట్టణ కేంద్రంలోని ముక్తపుర్ గ్రామంలో పది లక్షలతో ముక్తపుర్ లో విద్యుత్ వెలుగులను స్థానిక కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ముక్తపుర్



అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అలాగే బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జరుపుకునే విధంగా ప్రతి గ్రామంలో ఆడపడుచులు బతుకమ్మలు పేర్చి సంతోషంగా పండుగ జరుపుకున్నారు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొంగరి కృష్ణ మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్ మాజీ చైర్మన్ నక్కల రాజిరెడ్డి నాయకులు కరింగ్ శ్రీను రమేష్ వేణు కుమార్ శ్రీకాంత్ పాండు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పులిచింతల లో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పాదన

చింతలపాలెం అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం నిలకడగా కొనసాగుతుంది. పులిచింతల ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుకుండలా జలకళ సంతరించుకుంది. వరద నీరు స్వల్పంగా ఉండడంతో ప్రాజెక్టు




ఎడమవైపున ఉన్న విద్యుత్ కేంద్రం నుండి విద్యుత్ ఉత్పాదన కొనసాగుతుంది. పులిచింతల విద్యుత్ కేంద్రం పూర్తి సామర్థ్యం 120 యూనిట్లు కాగా నాలుగు యూనిట్ల నుండి 110 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు. విద్యుత్ ఉత్పాదన కోసం 16,000 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 7 గంటల వరకు వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 45.5133 టీఎంసీలు గా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 174.834 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 34,832 క్యూసెక్కులు కాగా ఒక గేటు 2.5 మీటర్లు ఎత్తి 20,950 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. మొత్తం అవుట్ ఫ్లో 36,950 గా ఉంది.

## మేడబోయిన మల్లమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

నార్కట్ పల్లి అక్టోబర్ 10( ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామానికి చెందిన మేడబోయిన మల్లమ్మ( మీనా) ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గ్రామ తాజా మాజీసర్పంచ్ నూకల శంకర్



యాదవ్ పరామర్శించి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు నాగరాజు, యాదవ సంఘం చైర్మన్ పల్ల గొర్ల లింగయ్య, మలిదశ ఉద్యమకారుడు కొత్తపేట స్వామి, యూత్ నాయకులు కొరివి శివరాం పాల్గొన్నారు.

## రేణిగుంటలో డప్పులు పంపిణీ చేసిన బిజెపి శాఖ

రాజాపేట, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) విజయదశమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రేణికుంట గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం దళిత సోదరులకు ( డప్పు కళాకారులూ ) కు రాష్ట్ర నాయకులు ఏసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ముఖ్య



అతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ ఉపసర్పంచ్ బూరుగు శేఖర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీధర్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు ఐరేని శ్రీధర్, బూత్ అధ్యక్షులు బండి సిద్ధులు, రేగొండ మాధవులు, బోళ్ల లక్ష్మారెడ్డి, కోర్కొప్పుల అంజయ్య, బూరుగు రాంరెడ్డి, గుర్రం మల్లయ్య, సిలివేరు ఆంజనేయులు, శ్రీరాములు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, దళిత సోదరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి... మరో ముగ్గురికి గాయాలు

### ఏరియా ఆసుపత్రికి తరలింపు

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజా జ్యోతి ): పిడుగుపాటుకు మహిళ మృతి చెందగా, మరో ముగ్గురు గాయాల పాలైన సంఘటన దామరచర్ల



మండలం పీర్లపాలెం శివారులో గురువారం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. పీర్లపాలెం గ్రామానికి చెందిన పాతులోతు హనిమి (50), మరికొందరు కూలీలతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రాలలో మిరప తోటలో కలుపు తీసేందుకు వెళ్లారు.
మధ్యాహ్నం సమయంలో అకస్మాత్తుగా కురుస్తుండటంతో సమీపంలోని వేప చెట్టు కిందికి వెళ్లారు.అదే సమయంలో వేప చెట్టుపై పిడుగు పడటంతో హనిమి అక్కడికక్కడే మృతి చెందగా, తేజావత్ సక్రియ, తేజావత్ కళావతి,పాతులోతు గుగానీలు గాయాలతో స్పృహ తప్పి పడిపోవడంతో సమీప పొలాలలోని

కూలీలు బంధువులకు,108 కు సమాచారం అందించడంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి





తరలించారు. ఈ సంఘటనపై మృతురాలి పెద్ద కుమారుడు కృష్ణ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ తెలిపారు. పండగ పూట గ్రామంలో పిడుగు రూపంలో వ్యవసాయ కూలీ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# పోచంపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు

### ఆటపాటలతో ఆడి పాడిన మహిళలు, యువతులు చిన్నారులు

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 10 (ప్రజాజ్యోతి)



మండల మరియు పట్టణ వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఊరూవాడా ఉయ్యాల పాటలతో మారుమోగాయి. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు ఆడిపాడారు. హరివిల్లు నేలపై పరుచుకుందా అన్నట్లుగా మహిళలు, యువతుల కేరింతలతో ఊర్లన్నీ సందడిగా మారాయి. గౌరమ్మను కొలుస్తూ జరుపుకున్న సద్దుల బతుకమ్మ వేళ మండలంత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. చౌరస్తాలన్నీ బతుకమ్మలతో ఆడపడుచులతోనూ మురిసిపోయాయి. మహిళామణుల పండుగగా పిలుచుకోనే బతుకమ్మలో సందడిగా ఆడిపాడారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ మహిళ సంఘాలు గ్రామ గ్రామన పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### గౌరమ్మకు వీడ్కోలు పలికిన మహిళలు

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

సద్దుల బతుకమ్మ వేడుకలను గురువారం మహిళలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబురాలు తీరొక్క రంగుల పువ్వులతో తీర్చిదిద్దిన బతుకమ్మలతో మహిళలు వీడ్కోలు పలికారు.పట్టణంలో మహిళలు ఒకరికొకరు పోటీ పడి పూలను అందంగా పేరుస్తూ విభిన్న రూపాల్లో బతుకమ్మలను పేర్చి అందంగా తీర్చిదిద్దారు.చిన్న, పెద్ద తేడా లేకుండా అడుతూ పాడుతూ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని సంస్కృతి సాంప్రాదాయాలను చాటి చెప్పారు.9 రోజుల పాటు బతుకమ్మలతో ఆడిపాడిన మహిళలు సద్దుల బతుకమ్మను ఎంతో ఆనందంగా నిర్వహించారు.ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలైన సంబరాలు సద్దుల బతుకమ్మతో ముగిసాయి.విద్యుత్



కాంతులతో కూడళ్లలో బతుకమ్మ బతుకమ్మ.. ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో, రామరామ ఉయ్యాలో, రామనే శ్రీరావ ఉయ్యాలో, ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ మహిళలు బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.ఒకరినొకరు వయనాలు పంచుకుంటూ వెళ్లిరా, గౌరమ్మ.. మళ్లీ రావమ్మా అంటూ బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.విద్యా నగర్ కాలనీలో ఉన్న స్వర్న ప్యాలెస్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలోసద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాములో స్వర్న ప్యాలెస్ అషోసియేషన్ అద్యక్షుడు గాదె జితేందర్ రెడ్డి, కార్యదర్శి కందిమళ్ల నరేందర్ రెడ్డి, కోశాధికారి జగదీష్ ,మహిళలు శ్రీ దేవీ,కవిత,పావని. అలివేలు.భాను, పద్మ, జ్యోతి.రేణుక.సునిత.గ్యానేశ్వరి. కల్పన,గీతా రజిత తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం : చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్

రాజాపేట, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)
రాజాపేట పాల సోసైటీ పాడి రైతులకు బతుకమ్మ పండుగ సందర్భంగా గురువారం వారి కి చీరలను పంపిణీ చేశారు . ఫాల సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పాడి రైతుల ప్రోత్సాహం



కోసం చైర్మన్ సంధిలా భాస్కర్ గౌడ్ తన సొంత డబ్బుతో చీరల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు కాకల ఉపేందర్, చర్మలపల్లి లక్ష్మణ్, దోమల బాల పోశయ్య, సట్టు తిరుమలేష్, దాచేపల్లి రాజు గాండ్ల నర్సింగరావు, సంస్థ డైరెక్టర్లు, అమ్మపురం పద్మ, గుర్రం విజయలక్ష్మి, మేక మల్లేశం, చిగుళ్ళ సిద్ధులు, మేక రమేష్, కోయ యాదగిరి, ఎర్గోకుల మల్లేష్, చలమల్లపల్లి నాగరాజు, సెక్రటరీ పూసరాజు, ఎర్ర గోకుల కనకరాజు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఓకే ఏడాది ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి... సత్తా చాటిన భూక్యా సేవా

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ):
ఎక్కడో మారుమూల గిరిజన తండాలో…నిరుపేద కుటుంబంలో పుట్టిన ఆ యువకుడు..పట్టుదలతో కష్టపడి చదివి ఒకే ఏడాది ఆరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై తన సత్తా చాటాడు, పలువురికి ఆదర్శంగా నిలిచాడు. మిర్యాలగూడ మండలంలోని జాలుబాయి తండాకు చెందిన భూక్య సేవా రాథోడ్ ఇటీవల వెల్లడించిన డీఎస్సీ



ఫలితాలలో ఎస్ఏ తెలుగు లో 8వ ర్యాంకుతో పాటు, ఎస్ జి టి ఉద్యోగం సాధించాడు. గతంలో గురుకుల జేఎల్ 13 వ ర్యాంక్, పిజిటి ఎనిమిదవ ర్యాంక్, టీజీటీ, టీజి పి ఎస్ సి జూనియర్ లెక్చరర్ పరీక్షల్లో 13వ ర్యాంకు సాధించి ఏడాది కాలంలోనే ఆరు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. కష్టపడి చదివి తన ప్రతిభతో సత్తా చాటిన సేవా ను గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా బతుకమ్మ పండుగ సంబురాలు

పాలక వీడు, అక్టోబర్ 10(ప్రజా జ్యోతి ):
పాలకీడు మండలం మూసిఒడ్డు సింగారం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మ, పూలనే దేవతలుగా పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతం అని మహిళలు, బాలికలు తిరొక్క పూలను తీసుకొచ్చి బతుకమ్మను ఒకేదగ్గర పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యలు చేస్తూ డప్పు వాయిద్యాల మధ్య చెరువు కట్ట వద్దకి తీసుకెళ్ళి వచ్చే ఏట మళ్ళీ తిరిగి రావమ్మా అంటు గ్రామ చెరువు లో నిమర్జనం చేశారు. అందంగా వైవిద్యభరితంగా తీర్చిదిద్దిన బతుకమ్మలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.



## ఎక్కడా లేని అరుదైన వారసత్వం మన బతుకమ్మ : ఎస్ఐ ఎ.రవీందర్

నేరేడుచర్ల అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):
ఎక్కడా లేని అరుదైన వారసత్వం మన బతుకమ్మ అని ఎస్ఐ ఎ.రవీందర్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ పండుగని ఎస్ఐ అన్నారు. పూలను,ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు



ఆనందంగా జరుపుకునే అద్భుమైన పండుగన్నారు. దేశంలోనే ఎక్కడ లేని అరుదైన,అందమైన సంస్కృతి వారసత్వం మన బతుకమ్మ పండగ అని గుర్తుచేసుకున్నారు. చిన్న పెద్ద అని తేడా లేకుండా ఆడ బిడ్డలంతా ఎంతో సంతోషంగా ఈ ఘనమైన పండుగను జరుపుకుంటారన్నారు. ఆడబిడ్డల జీవితాల్లో బతుకమ్మ తల్లి మరిన్ని సంతోషాలు,వెలుగు నింపాలని కోరుకుంటున్నాని తెలుపుతూ ఆడబిడ్డలందరికీ ఎస్సై ఎస్ఐ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీం,కృష్ణా రావు,సంజీవరెడ్డి, మామిడి శీను, మామిడి మన్నెయ్య,ప్రవీణ్ అజయ్,వేముల శీను, సొందుమియా,లోడంగి లక్ష్మయ్య, దోరేపల్లి రవి,పెండెం వెంకయ్య, మరియు గ్రామ సిబంధి తదితరులు పాల్గొన్నారు.

## పోయి రావమ్మా బతుకమ్మ...మళ్లీ ఏడాదికి రావమ్మా...!

### ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు

మిర్యాలగూడ,అక్టోబర్ 10, ( ప్రజా జ్యోతి ) :
తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఎనిమిది రోజుల పాటు ఒక్కో పేరుతో బతుకమ్మలను పేర్చిన మహిళలు, పిల్లలు సద్దుల బతుకమ్మ వేడుకలను జరిపారు. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన పండుగ గురువారం రాత్రి సద్దుల బతుకమ్మతో క్షేమంగా వెళ్లిరావమ్మా…మళ్లీ ఏడాదికి…అంటూ ఆటపాటలతో ముగింపు పలికారు. తెలంగాణ సంస్కృతికీ, సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ పండుగని అంగరంగ వైభవంగా 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పూలను, ప్రకృతిని దేవుళ్లుగా కొలుస్తూ ఆడ బిడ్డలు ఆనందంగా జరుపుకునే అద్భుతమైన పండుగన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టతలు ప్రపంచం మొత్తం తెలిసే విధంగా ఆడపడుచులు బతుకమ్మ పండుగ జరుపుకుంటారన్నారు. ఈ వేడుకల్లో వార్డు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గుంజలూరు లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ.

చివ్వెంల అక్టోబర్ 10(ప్రజాజ్యోతి):
చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం



రంగురంగుల పూలను తీసుకొచ్చి ఉపవాస దీక్షతో బతుకమ్మను భక్తిశ్రద్ధలతో పేర్చుకున్నారు. తదనంతరం చెరువుల దగ్గర బతుకమ్మలను కోలాటాలతో బతుకమ్మ పాటలతో ఆటపాటలతో తీసుకెళ్లారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జరుపుకునే విధంగా ప్రతి గ్రామంలో ఆడపడుచులు బతుకమ్మలు పేర్చి సంతోషంగా పండుగ జరుపుకున్నారు. తదనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు అమ్మలక్కలు తెచ్చిన ప్రసాదాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ ఘనంగా వీడ్కోడు తెలిపారు.

## దుర్గామాత దేవి అలంకరణలో అమ్మవారు

నార్కట్ పల్లి అక్టోబర్ 10( ప్రజా జ్యోతి) మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజు దుర్గామాత, కనక దుర్గాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. చెరుకుపల్లి సైదులు (ధర్మపత్ని ధనలక్ష్మి) ఆయన కుమారులు గణేష్ కుమార్, శివకుమార్, గ్రామ ప్రజలందరికీ అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీలు మేడి నరసింహ, దూడల అంజయ్య, చెరుకుపల్లి నరసింహ, విగ్నేష్, సురేష్, విశ్వతేజ్, వంశీ, వినయ్, బన్నీ పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి దంపతులు

మఠంపల్లి అక్టోబర్ 10 ప్రజాజ్యోతి
మండల కేంద్రంలో రాజీవ్ నగర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి దంపతులు అమ్మవారికి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ



సందర్భంగా పూజా కార్యక్రమాలు అనంతరం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి దంపతులకు కమిటీ సభ్యులు సన్మానించారు. అదేవిధంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గాదరికిషోర్.

ప్రజా జోతి ప్రతినిధి /నల్లగొండ
దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని రాకిల్స్ కాలనీలో ఉన్న అమ్మవారిని దుర్గాదేవి అలంకరణలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో,నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, ఏడవ వార్డ్ కౌన్సిలర్ మారగొని గణేష్ , గంజి రాజేందర్,దొడ్డి రమేష్, మందడి చంద్రశేఖర్ రెడ్డి, అక్కనపెల్లి గణేష్, శ్రీకాంత్ గౌడ్, సురేష్,భక్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టి ఎన్ జి వోస్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ళ మురళి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో గురువారం యూనియన్ సభ్యులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజమాలతో ఘనంగా సన్మానించి భారీ కేకు కట్ చేసి జన్మదిన



శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శేఖర్ రెడ్డి, సహాధ్యక్షులు డిఐ రాజు, కోశాధికారి జయరావు, వంగూరు భాస్కర్, సైదులు, దుర్గయ్య,జిల్లా కార్యవర్గం పూర్వ టీఎన్జీవో అధ్యక్షులు ఏ వెంకటరామిరెడ్డి, టీఎన్జీవోస్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ నరసింహ చారి,విజయ్ కృష్ణ,టీజీవో అధ్యక్షులు శ్రీనివాసులు, కోశాధికారి సందీప్ రెడ్డి, టీఎన్జీవోస్ యూనిట్ లో ఉన్నటువంటి అధ్యక్ష కార్యదర్శులు టౌన్ అధ్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య, రాజశేఖర్,రూరల్ అధ్యక్షులు ప్రవీణ్, కార్యదర్శి మిర్యాలగూడ యూనిట్ అధ్యక్షులు గంగపుత్ర సైదులు, కార్యదర్శి రూరల్ అధ్యక్షులు నారాయణస్వామి,నాగార్జున సాగర్, అధ్యక్షులు జె రాములు,నిడమనూరు అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కొండమల్లేపల్లి అధ్యక్షులు కత్తుల మనోజ్,ప్రదీప్, చండూరు అధ్యక్షులు పల్ రెడ్డి వెంకటరెడ్డి, రమేష్, లక్ష్మి, సంధ్య, సునీత, మజ్జిగ సునీత రెడ్డి,అంగన్వాడి జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## డీఎస్ సి కి ఎంపికైన అభ్యర్థులు రిపోర్ట్ చేయాలి

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

డి ఎస్ సి -2024 లో ఎంపిక కాబడిన అభ్యర్థులందరు నేడు విద్యాశాఖాధికారి కార్యాలయము నల్లగొండ లో ఏర్పాటు చేసిన కౌంటర్స్ నందు ఉదయం గం.10.00 ల నుండి సాయంత్రం గం.5.00 వరకు రిపోర్టు చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు.రిపోర్టు చేసే సమయంలో ఎల్ బి స్టేడియంలో తీసుకున్న అపాయింట్ ఆర్డర్ జీరాక్సు కాపీ జత చేసి సంబంధిత కౌంటర్ నందు రిపోర్టు చేయాలన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

హుజూర్ నగర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)

మండలంలోని వేపల సింగారం ఆవాస గ్రామం మిట్టగూడెం గ్రామంలో బతుకమ్మ సంబరాలు గురువారం రాత్రి ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మలో సంబరాల్లో భాగంగా మహిళలు రంగురంగుల పూలతో బతకమ్మలను అలంకరించి అందరూ కలిసి ఆడి పాడుతూ బతుకమ్మ ప్రత్యేకతను చిన్నారులకు వివరించేలా రకరకాల బతకమ్మ పాటలు పాడారు. అనంతరం గ్రామ శివారులోని కాలువలో వదిలారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి అన్నెం శిరీష కొండారెడ్డి, సారెడ్డి భాస్కర్ రెడ్డి, నంది రెడ్డి సైదిరెడ్డి, హరిలీల బ్రహ్మారెడ్డి,శంబిరెడ్డి, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తొండ గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే చే ఇంటిగ్రేటెడ్ స్కూలుకు శంకుస్థాపన :

తిరుమలగిరి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) :

రాష్ట్రవ్యాప్తంగామంజూరైనటువంటి 19 స్కూల్ లలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుంగతుర్తి నియోజకవర్గానికి మంజూరు కావడం హర్షనీయమని ఇది ఈ ప్రాంత ప్రజల అదృష్టమని విద్యార్థి లోకం మందుల సామేలు కు రుణపడి ఉంటుందని శుక్ర వారం 10 గంటలకు తొండ గ్రామంలో శంకుస్థాపన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి హాజరు కానున్నారని తిరుమలగిరి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్. వర్కింగ్ ప్రెసిడెంట్ జిమిలాల్. కోపరేటివ్ బ్యాంకు చైర్మన్ పాలేపు చంద్రశేఖర్ శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు సమావేశంలోకౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ జితేందర్ ముఖ్య నాయకులు చాగంటి రాములు యాదగిరి



తదితరులు పాల్గొన్నారు

## కబరస్తాన్ స్థలం వివాదానికి పరిష్కారం చూపుతాం

### -నాంపల్లి తహశీల్దార్ గూగులోతు దేవాసింగ్

నాంపల్లి, అక్టోబర్,10(ప్రజా జ్యోతి):

ముస్లింల స్మశానవాటిక,కబరస్తాన్ స్థలం వివాదానికి పరిష్కారమార్గం చూపుతామని నాంపల్లి తహశీల్దార్ గూగులోతు దేవాసింగ్ తెలిపారు. నాంపల్లి మండల పరిధిలో నెమిళ్ళగూడెం గ్రామానికి చెందిన



ముస్లింల స్మశానవాటిక, కబరస్థాన్ స్థలం వివాదం కొన్ని నెలలుగా జరుగుతుంది. ఈ సందర్భంగా తహశీల్దార్ మీడియాతో మాట్లాడారు. నెమిల్లగూడెం రెవెన్యూ గ్రామ శివారులో సర్వేనెంబర్ 597లో ముస్లింల స్మశానవాటిక సమాధులు ఉన్నాయని, ఇటీవల నెమిళ్ళగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కొరకు సర్వేనెంబర్ 599 లో 12 గంటల స్థలాన్ని కేటాయించగా, అది ముస్లింల స్మశానవాటికకు చెందినదని కొందరు ముస్లిం కుటుంబాల వ్యక్తులు గ్రామంలో నూతనంగా నిర్మించబోయే గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం అడ్డుకోవడంతో వివాదం నెలకొందిని తెలిపారు. కొన్ని నెలల క్రితం గ్రామానికి చెందిన ముస్లిం వ్యక్తులు మృతి చెందడంతో సర్వేనెంబర్ 599లో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం జరిపబోయే స్థలంలో సమాధులు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం గ్రామంలో మరొక ముస్లిం వ్యక్తి మరణించడంతో గ్రామ పంచాయతీ భవనం కొరకు కేటాయించిన స్థలంలోనే సమాధి చేస్తామని ముస్లిం కుటుంబాల వ్యక్తులు ప్రయత్నించడంతో మరల సమస్య తలెత్తింది. గురువారం నాంపల్లి తహశీల్దార్ ,నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్ సంఘటన స్థలాన్ని చేరుకొని ముస్లిం కుటుంబాల వారికి నచ్చ చెప్పారు. త్వరలోనే ముస్లింల స్మశానవాటిక స్థలాన్ని సర్వే చేసి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఇదే విషయమై చండూరు ఆర్డీవో డి.సుబ్రహ్మణ్యం చరవాణి ద్వారా మాట్లాడి త్వరలోనే సమస్యపరిష్కారమయ్యేలాగా చూస్తామని ముస్లింలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘటన స్థలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నాంపల్లి సీఐ అనంతుల నవీన్ కుమార్, నాంపల్లి ఎస్సై ఎం.శోభన్ బాబు, మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి ముందస్తుగా భద్రత ఏర్పాట్లను చేశారు. అదేవిధంగా చనిపోయిన ముస్లిం వ్యక్తిని కననం చేసే వరకు నాంపల్లి తహశీల్దార్ గుగులోతు దేవాసింగ్ మరియు నాంపల్లి ఎస్సై శోభన్ బాబు సిబ్బందితో కలిసి సంఘటన స్థలంలో ఉండి అంత్యక్రియలు పూర్తి చేశారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ


### మండల గ్రామపంచాయతీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మోత్కూర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ సంధర్భంగా తెలంగాణా ప్రజలు ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ ప్రకృతిని ఆరాధిస్తూ అనుబంధాలను గుర్తుచేస్తూ సాగే పూల ఉత్సవంగా సాగే తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెప్పే కమనీయ దృశ్యం బతుకమ్మ పండుగను ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూల పండుగ నిర్వహించడం మన గొప్పదనం అనాదిగా వస్తున్న సంస్కృతిని భవిష్యత్ తరాలకు గుర్తుకు ఉండేలా సంప్రదాయం ఉ ట్టి పడేలా ఆట పాటలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ ను రంగురంగుల పూలు తెచ్చి బతుకమ్మను తీర్చి చెరువు కట్టల దగ్గర ఆటపాటలతో బతుకమ్మ ఆడారు,







## ఆటోను ఢీకొట్టిన కారు ఒకరి మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 10,( ప్రజాజ్యోతి ): అతివేగంగా వస్తున్న కారు ఆటోను ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన గురువారం వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామ



సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం శెట్టిపాలెం గ్రామానికి చెందిన సారంగి సైదులు (40)పాత ఇనుము కొనుగోలు చేస్తుంటాడు. పండగ సరుకులు తీసుకుని ఇంటికి ఆటో నడుపుకుంటూ వస్తుండగా నల్గొండ నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న కారు అతివేగంగా ఆటోను వెనక నుంచి ఢీకొట్టింది. దీంతో ఆటో డ్రైవర్ సైదులు ఎగిరి బయటపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారని ఎస్ ఐ తెలిపారు . కాగా ఆటోని ఢీకొట్టిన కారు డివైడర్ దాటుకుంటూ వెళ్లి ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కారులో ప్రయాణిస్తున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. కార్ డ్రైవర్ పరారీలో ఉండగా మృతుని భార్య సైదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై డి. వెంకటేశ్వర్లు తెలిపారు.

## వంద కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన

–ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

నాంపల్లి,అక్టోబర్,10(ప్రజా జ్యోతి): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిమునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో శుక్రవారం



ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వంద కోట్ల వ్యయంతో మునుగోడు నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్నారని నాంపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని అన్ని గ్రామాల గ్రామాభివృద్ధి కమిటీలు,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు కల్వకుంట్ల గ్రామానికి చేరుకుని ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమానికి అందరూ భాగస్వాములు అయ్యి, విజయవంతం చేయాలని కోరారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

శ్రీ వన దుర్గాదేవిగా దర్శనం ఇచ్చిన అమ్మవారు.

మునగాల అక్టోబర్ 09(ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలోదేవీ నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 8వ రోజు అమ్మవారు భక్తులకు శ్రీ వన దుర్గాదేవి రూపంలో దర్శనం ఇచ్చారు. మునగాల ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం తీర్థ,ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి. గణేష్ యూత్ సభ్యులు వీరబోయిన గురవయ్య. నల్లమాద ఉపేందర్. మద్దనాల మల్లికార్జున్ భూతం రమేష్. వీరబోయిన ఎలా యేసు. కొనుసు రమేష్. నలమాదా సైదులు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

తిరుమలగిరి అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాలలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా మహిళలు ఆడుతూ పాడుతూ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ప్రతి పూజలో పువ్వులను ఉపయోగిస్తారు కానీ పువ్వులనే పూజించే పండుగ





బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతికైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నామని పువ్వులను పూజించి ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజులపాటు తీరకపూల్ గా జరుపుకునే ఈ గొప్ప పండుగను కేవలం ఒక తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ఘనంగా నిర్వహించుకుంటారని తెలిపారు

## ఆపన్నహస్తం కోసం ఆశగా..

మునగాల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి):– మునగాల మండల కేంద్రంలో వీధులలో కరెంటు స్తంభాలకు లైట్లు వేస్తున్న సందర్భంగా రోజువారి కూలీగా వెళ్లిన లంజ పల్లి సైదులు ప్రమాదవశాత్తు విద్యుత్ సంభవించడంతో విద్యుత్ స్తంభం పై కిందపడి తలకు మరియు



నడుములకు బలమైన గాయం కావడంతో సైదులను 108 సహాయంతో సూర్యపేట ఏరియా హాస్పిటల్ కి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలపడంతో హుటాహుటిన హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. సైదులు ఆరోగ్య రీత్యా మెరుగైన వైద్యం అందించాల్సి ఉండగా, సైదులు భార్య రెక్కాడితే గాని డొక్కాడని మా కుటుంబానికి దేవుడు పెద్ద పరీక్ష పెట్టాడని, నా భర్త ఆరోగ్య ఖర్చులకు లక్షల వరకూ ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పినట్లు ఆమె తెలిపారు. తమది రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితని, సైదులు కు వైద్య సదుపాయాలు అందించేందుకు తమ వద్ద ఇంకేమి మిగిలి లేదని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఎవరైనా తమయందు దయతలచి అండగా నిలవాలని, సైదులుకు వైద్యం అందించడంలో సహాయం అందించాలని ఆమె కోరుతున్నారు.

## మండల వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ





ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాలలో వీధులలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆటలను ఆడి పాడారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రామలింగేశ్వర స్వామి దేవాలయం ముందు మహిళలు బతుకమ్మ పండగ ఉత్సవాలు నిర్వహించారు.

## కనకదుర్గమ్మ పండగకు ముస్తాబైన దేవాలయం.

మునగాల అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని నేడు జరగబోయే ప్రభ బండ్ల ఉత్సవాలలో భాగంగా కనకదుర్గమ్మ దేవాలయం విద్యుత్ దీపాలతో ముస్తాబు చేసిన ఆలయ



నిర్వాహకులు. నేడు గ్రామంలో మరియు వనభోజనాల కార్యక్రమాలలో భాగంగా అమ్మవారి దేవాలయాన్ని విద్యుత్తు కాంతులతో ముస్తాబు చేసినట్లు ఆలయ కమిటీ తెలియజేశారు. గురువారం సాయంత్రం ప్రభ బండ్లు అమ్మవారి దేవాలయం నుండి బయలుదేరి గ్రామం మొత్తం పురవీధులలో అమ్మవారు కలియ తిరుగుతూ ప్రజలకు దర్శనమిచ్చి ఉదయాన్నే దేవాలయానికి చేరుకుంటారని వారు అన్నారు.

## పిఆర్ టియుటీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ ఎన్నిక

గరిడేపల్లి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రగతిశిల గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘం 35 వ రాష్ట్ర



కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్ ని రాష్ట్ర అద్యక్షుడు పింగళి శీపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తూ పిఆర్టియు టీఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా,మండల అధ్యక్ష, కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఉపాధ్యాయ మిత్రులు అభినందనలు తెలిపారు.

## రామాపురంలో అన్నదానం.

నడిగూడెం :అక్టోబర్10, ప్రజా జ్యోతి:

నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, దాతలు కమిటీ



సభ్యులు పాల్గొన్నారు. 2000 మందికి అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సహకరించిన దాతలను కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అజయ్ కుమార్, కమిటీ సభ్యులు సాయి, వెంకటేష్, రాంబాబు, గోపి ,లక్ష్మణ్, శ్రీరామ్, రామారావు, వీరాంజనేయులు, రాంరెడ్డి, వెంకటరెడ్డి , మహమూద్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకుడు.

కన్న తల్లిదండ్రుల కలలు నిజం చేసిన యువకుడు.

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 10
(ప్రజా జ్యోతి) గుండాల

మండలంలోని పెద్ద పాఠశాల గ్రామానికి చెందినటువంటి జిలకర రవి తండ్రి పేరు జీలకర్ర రాంనర్సయ్య ఒకటో తరగతి నుండి మండల పరిషత్ పాఠశాల పెద్ద పడిశాల లో విద్య అభ్యసించి తదుపరి జిల్లా పరిషత్ లో విద్యా అభ్యసించి ఇంటర్ గవర్నమెంట్ కాలేజీలో చదువుకొని పై చదువులకై నాగార్జున గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నల్గొండ నందు చదువుకుని టిటిసి గవర్నమెంట్



కళాశాల హైదరాబాదులో విద్య అభ్యసించి ప్రస్తుతం తను కూలి పని చేసుకుంటూ అమ్మ నాన్న తో కులవృత్తి అయినటువంటి ఎల్లమ్మ ఉప్పలమ్మ పండగల పూజారిగా పనిచేసుకుంటూ అమ్మ కూలి పని చేస్తూ ఎన్నో ఆటుపోట్లని అధిగమించి తనని చదివించారు అలాంటి వ్యక్తి ఈరోజు గవర్నమెంట్ టీచర్ ఉద్యోగం సాధించడం పట్టరాని సంతోషంలో కుటుంబ సభ్యులు ఉక్కిరిబిక్కిరి అయినారు ఈ గవర్నమెంట్ ఉద్యోగం పొందడానికి మా నాన్నగారి అమ్మగారి సహాయ సహకారాలు తోపాటు నా జీవిత భాగస్వామి అందించిన కృషి ఎనలేనిది మర్చిపోలేనిది అలాగే పోస్టుల సంఖ్య పెంచడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు మా నాన్నగారు రాత్రింబవళ్లు కష్టపడి ఇంత వాడిని చేసినందుకు వారు కృషి ఎనలేనిది ఒక కన్నుతో మా నాన్న పడిన కష్టం మరవరానిది నా భార్య చిన్న పిల్లలను చూసుకుంటూ నాకు అందించిన కృషి చాలా గొప్పది నాకు చదువులో ప్రత్యక్ష రిజర్వేషన్ కల్పించి నాకు ఉద్యోగం రావడానికి కారణమైనఈ గవర్నమెంట్ కు నాకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్గా ఉద్యోగం ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వంలో ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఎలాంటి ఉద్యోగాలు రాక ఇక నా బతుకు కూలిపనే అవుద్ది నేను ఒక కూలివానిగానే మిగిలిపోతాను అనుకున్న తరుణంలో రేవంత్ రెడ్డి గవర్నమెంట్ ఉద్యోగాల కోట పెంచి రిజర్వేషన్ అమలు చేసి నాకు ఈరోజు ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉంది నేను జీవితాంతం రేవంత్ రెడ్డి గారికి రుణపడి ఉంటాను వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు.

## ఇసుక పక్కదారి పట్టకుండా రీచ్‌లలో కెమెరాలు

- ప్రజలపై భారం పడకుండావసూళ్లు పెరగాలి
- పరిశ్రమలకు వాడని ప్రభుత్వ భూములు వెనక్కి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్
- రాష్ట్ర ఆదాయం పెంచే మార్గాలపై ప్రభుత్వం కసరత్తు
- ఆదాయా మార్గాలపై దృష్టిపెట్టాలి
- మంత్రులతో సమీక్షలో సిఎం సూచన
- ఆదాయ మార్గాలను అన్వేషించాలి
- శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం

హైదరాబాద్,అక్టోబర్10 :

ఆదాయ సమీకరణపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవాళ తన నివాసంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి వివిధ శాఖల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఆదాయ సమీకరణాలకు ఉన్న అవకాశాలను సీఎం ఆరా తీశారు. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన పదేళ్లలో రూ. 7 లక్షల కోట్ల అప్పులు మోపిందని, అప్పటి అప్పులకు వడ్డీలుకట్టేందుకే రాష్ట్ర ఖజానాలో మెజార్టీ వాటా పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓ వైపు ఆదాయ మార్గాలు తగ్గుతుంటే అప్పుల భారం పెరుగుతుంటడంతో ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ఈ సమీక్షలో సీఎం చర్చించారు. ముఖ్యంగా ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమాలకు ఎక్కడా ఆర్థిక పరమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించినట్టు సమాచారం. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విషయంలో సీఎం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేయడంపై చర్చించారు. రీచ్‌ల నుంచి వెళ్తున్న ఇసుక పక్కదారి పట్టకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖకు సంబంధించి రాయల్టీలు, లీజుల వసూలు, కొత్త గనుల అనుమతులు, నూతన ఆదాయ మార్గాలపై చర్చించారు. కాగా, రాజీవ్ స్వగృహకు సంబంధించిన ఫ్లాట్లు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉన్నాయని సమావేశంలో అధికారులు తెలిపారు. వీటన్నిటి నిర్మాణాలు ఇప్పటికే దాదాపు పూర్తి అయ్యాయని, కొన్నిచోట్ల మాత్రమే కొంత శాతం



పనులు మిగిలి ఉన్నాయని, తక్కువ ఖర్చుతో వీటిని పూర్తి చేయవచ్చని వివరించారు. వీటిని విక్రయిస్తే దాదాపు రూ. 1500 కోట్లు వస్తాయని అంచనా వేశారు. గతంలోనూ ఈ ఆలోచన చేసినా అన్ని ఫ్లాట్లు అమ్ముడు పోలేదు. ఈ ఫ్లాట్లు విక్రయించే అంశంపై త్వరితగతిన ఓ నిర్ణయం తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. గతంలో ప్రైవేటు సంస్థలకు కేటాయించిన ప్రభుత్వ భూములను పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించకుంటే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంపై ఇటీవలే హైకోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఇలాంటి భూములు రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ మేర ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వాదాయం పెంచేందుకు కీలక శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ముఖ్యమంత్రి చెప్పారు. కొత్త ఆదాయ మార్గాలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. సమీక్షలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రోడ్డు భవనాల ముఖ్య కార్యదర్శి వికాసరాజ్, వాణిజ్య పన్నుల శాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గనుల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, హౌసింగ్ కార్యదర్శి బుద్ధప్రకాష్ పాల్గొన్నారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయాన్ని పెంచే అంశంపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో నిర్దేశించుకున్న ప్రణాళికలు, వాటి ప్రగతిని నివేదించాలని అధికారులకు చెప్పారు. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచేందుకు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అందుకోసం ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఇసుక రీచ్‌ల ద్వారా ఖజానాకు గరిష్ఠ ఆదాయం సమకూరేందుకు ఏం చేయాలనేదానిపై నివేదిక ఇవ్వాలన్నారు. మూసీ పరివాహక ప్రజల బాగు కోసమే.. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలు, దూరదృష్టిని నదీ పరివాహక ప్రాంతాల వాసులకు వివరించాలని భట్టి అధికారులకు చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ రీహాబిలిటేషన్‌పై పురపాలక శాఖ ఉన్నతాధికారులతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల్ని బీఆర్ఎస్ సర్కారులా గాలికి వదిలేయబోమన్నారు. వారికి ఏ సాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మూసీ గర్భంలో నివసిస్తున్న ప్రజలను అక్కడి నుంచి దూరంగా పంపించబోమని చెప్పారు. మూసీకి దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ లబ్ది పొందాలని చూస్తే హైదరాబాద్ నగరానికి నష్టం చేసిన వారవుతారని భట్టి అన్నారు. నిర్మాణాత్మకమైన సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి) :

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినా బతుకమ్మ వేడుకలు గురువారం సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు





నిర్వహించారు. అనంతరం మహిళలు రంగురంగుల పూలతో గౌరమ్మను అందంగా అలంకరించినారు. మహిళలు అంతా ఒకచోట కూడి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ ఆడి పాడారు. తమ భక్తి పాటల ద్వారా అమ్మవారిని స్మరించుకున్నారు. బతుకమ్మ ఏర్పాట్లను స్థానిక ఎస్ ఐ సతీష్ రెడ్డి రామాలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. మహిళలందరికీ బతుకమ్మ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాగర్ ఎడమ కాలువలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో రేపాల వెంకన్న, వర్కాల సుధాకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

హాలియా,అక్టోబర్10(ప్రజా జ్యోతి)

బతుకమ్మ సంబరాల్లో భాగంగా చివరి రోజు గురువారం సాయంత్రం స్వయంభూ సోమేశ్వర స్వామి దేవస్థానం పేరూరు ఆలయ ఆవరణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్కేపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని మహిళలు తీరొక్క పూలు తీసుకొచ్చి గౌరమ్మను అందంగా అలంకరించారు. గ్రామ మహిళలంతా ఒకచోట కూడి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ ఆడి పాడారు. తమ భక్తి పాటల ద్వారా అమ్మవారిని స్మరించుకున్నారు. గత మూడు సంవత్సరముల నుండి సీఐ ఆంజనేయులు మహిళలను ప్రోత్సహిస్తూ బతుకమ్మ ఉత్సవాలు గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టడం గమనార్హం. అనంతరం పేరూరు చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

